విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● న్యాయ సేవాదికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి

సూర్యాపేట అర్బన్ నవంబర్ 5 : ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వారిని సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీవాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులను వారికి అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థుల వంటకాలను రుచి చూస్తున్న శ్రీవాణి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : డీఐఈఓ

సూర్యాపేట అర్బన్, నవంబర్ 5 : ఇంటర్మీడియట్ విద్యార్థులు చదువులో రాణించాలని, అధ్యాపకులు సమయ పాలన పాటించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భానునాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఐఈఓ భాను నాయక్

సర్వారం పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస సమావేశం నేటికి వాయిదా

గరిడేపల్లి, నవంబర్ 5 : సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంఘం చైర్మన్‌పై మంగళవారం జరుగాల్సిన అవిశ్వాస సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేసినట్లు జిల్లా సహకార సంఘం అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అత్యవసర కార్యాలయ పనుల వల్ల రాలేకపోయామని తెలిపారు. నేడు 11గంటలకు జరిగే అవిశ్వాస సమావేశానికి పాలకవర్గం సభ్యులు హాజరు కావాలని కోరారు. నేడు జరిగే ఆవిశ్వాసంపై రాజకీయ నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారు : పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి

నీచ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని సర్వారం సహకార సంఘం చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సహకార అధికారి అవిశ్వాస సమావేశం వాయిదా పడిన విషయం ముందు రోజు చెప్పాల్సి ఉండగా అదేరోజు 11 గంటలకు మీటింగ్ వాయిదా పడిందని చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగి అంతా రాజకీయ డ్రామా ఆడుతున్నారని, డీసీఓను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

శంభిరెడ్డి

పశువుల్లో వ్యాధులపై పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్, నవంబర్ 5 : పశువుల్లో గర్భకోశ వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బి.వెంకన్న, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండలంలోని దూపాడ్ గ్రామంలో మంగళవారం పశు గణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో చికిత్స శిబిరాన్ని ప్రారంభించారు. పశువుల్లో ఎదకు రాని, తిరగ కట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అనంతుల వెంకన్న, ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్, శ్రీకాంత్, లింగయ్య, సైదులు, మహబూబ్‌అలీ, నగేశ్, వెంకన్న, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పోలుమల్లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన పేదలు

మద్దిరాల, నవంబర్ 5 : మండలంలోని పోలుమల్ల రెవెన్యూ పరిధిలోని 423 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో గోరెంట్ల గ్రామానికి చెందిన పేదలు ఆక్రమించారు. ఈ సందర్భంగా గుడిసెలు వేసుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. నిరుపేదలైన తమకు స్థలం కల్పించి గూడు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మద్దిరాల పోలీసులు సంఘటన స్థలాన్ని వెళ్లి స్థలం ఆక్రమించిన వారిని హెచ్చరించారు. దీనిపై తాసీల్దార్ అమీన్‌సింగ్ స్పందిస్తూ గతంలో సర్వే చేయగా పట్టా భూమిగా తేలిందన్నారు. మరొకసారి జిల్లా సర్వేయర్‌తో సర్వే చేయించి నిర్ధారణ చేయిస్తామని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి :ఎంఎస్‌పీ

నూతనకల్, నవంబర్ 5 : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఎంఎస్‌పీ జిల్లా నాయకులు గణేశ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎంఎస్‌పీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు, కమిషన్‌ల పేరుతో కాలయాపన చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో మాలల ఒత్తిడికి తలొగ్గి సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం ధిక్కరిస్తున్నదని తెలిపారు. సమావేశంలో నాయకులు చిరంజీవి, వెంకన్న, సంజీవ, అంబేద్కర్, నాగన్న, ముత్తయ్య పాల్గొన్నారు.

తీసుకోని లోన్‌కు ఈఎంఐ కట్ చేస్తున్నారు..

● బ్యాంకు మేనేజర్ మోసానికి బలవుతున్నాం
● న్యాయం చేయాలని వివిధ శాఖల ఉద్యోగుల ఆందోళన

సూర్యాపేట టౌన్, నవంబర్ 5 : బ్యాంకు మేనేజర్ చేతిలో మోసపోయి తాము తీసుకోని రుణానికి ఈఎంఐలు కడుతున్నామని, వచ్చిన జీతం ఈఎంఐలకు పోతుండడంతో కుటుంబాన్ని పోషించుకోవడం ఇబ్బందిగా ఉందని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు ఎస్‌బీఐ రీజినల్ కార్యాలయం ముందు మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సూర్యాపేట ఎస్‌బీఐ హైవే బ్రాంచ్‌లో 2022నుంచి బ్రాంచ్ మేనేజర్‌గా పని చేసిన షేక్ సైదులు గతంలో బ్యాంకులో లోను తీసుకున్న పలు శాఖల ఉద్యోగులు 33మంది పేర ఫోర్జరీ సంతకాలతో బ్యాంకు లోన్ తీసుకున్నాడన్నారు. 2023 జూన్‌లో సదరు మేనేజర్ రామంతాపూర్‌కు బదిలీ కావడంతో అక్కడ కూడా ఇలాగే చేస్తూ పట్టుబడ్డాడని అప్పటి వరకు తమ లోన్ ఈఎంఐలను సదరు మేనేజర్ కట్టాడని ప్రస్తుతం ఆ ఈఎంఐలు తమ జీతాల నుంచి కట్ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు బ్యాంకు మేనేజర్ తమ పేర తీసుకున్న లోన్‌ల ఈఎంఐలు తమ జీతాల్లో కట్ కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లోన్ బాధితులు, ఆయా శాఖల ఉద్యోగులు ఉన్నారు.

సూర్యాపేట ఎస్‌బీఐ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు

'జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను అవమానపర్చినవారిపై చర్యలు తీసుకోవాలి'

కోదాడ టౌన్, నవంబర్ 5 : జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు చిత్రపటానికి మంగళవారం పట్టణ రంగాథియేటర్ సెంటర్‌లో కోమరబండ దళితులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ఎదుగుదలను సహించలేని కొందరు లేనిపోని నిందలు మోపుతున్నారన్నారు. అనంతరం చైర్మన్‌ను అవమానపరచిన వారిపై చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మత్స్యశాఖ చైర్మన్ దేవపంగు వెంకటి, నాయకులు చిన్న శంభయ్య, కొలిపంగు వెంకటేశ్వర్లు, శ్రీను, ధనమూర్తి, కాంతయ్య, రాంపంగు శ్రీను, నాగరాజు, సిద్దు, రామారావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తుంగతుర్తి: 9182777638

సూర్యాపేట మార్కెట్‌కు పోటెత్తిన ధాన్యం

● 31,581బస్తాలకుగానూ 6వేల బస్తాలకే మద్దతుకు మించి ధర
● తేమ, తాలు చూపుతూ ధర తగ్గిస్తున్నారని రైతుల ఆవేదన

సూర్యాపేటటౌన్, నవంబర్ 5 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు గత మూడు రోజులుగా ధాన్యం పోటెత్తుతున్నది. మంగళవారం మార్కెట్‌కు 31,581బస్తాల ధాన్యం రాగా కేవలం 6వేల బస్తాలకు మాత్రమే మద్దతుకు మించి ధర వచ్చింది. మిగతా ధాన్యానికి అంతంత మాత్రంగానే ధర పలికింది. మార్కెట్‌కు ధాన్యం అధికంగా వస్తుండడంతో కమీషన్‌దారులు, వ్యాపారులు తేమ, తాలు పేరు చెబుతూ ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మంగళవారం పలువురు రైతుల ధాన్యం బాగానే ఉన్నప్పటికీ వ్యాపారులు క్వింటాకు రూ. 1400లు మాత్రమే ఇస్తామనడంతో మార్కెట్‌లోనే తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు. తేమ, తాలు పేరుతో రైతులు తెచ్చిన ధాన్యానికి తక్కువ ధరను నిర్ధారించడంతో పలువురు రైతులు విక్రయానికి వెనుకంజ వేయడంతో సుమారు 1600 బస్తాలు నాట్‌కోడ్‌గా దర్శనమిచ్చాయి.

సూర్యాపేట మార్కెట్‌కు భారీగా వచ్చిన ధాన్యం

ఉదయం 10గంటల వరకే ధాన్యానికి అనుమతి :

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం అధికంగా వస్తుండడంతో అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 10గంటల వరకు మాత్రమే ధాన్యం మార్కెట్‌లోకి అనుమతించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి సంతోష్‌కుమార్ తెలిపారు. కాంటాలు, ఎగుమతులకు ఇబ్బంది కలుగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

రూ.1600 అంటే అమ్మలేదు..

నాకున్న మూడెకరాల్లో చింట్లను పండించాను. ఐకేపీ కేంద్రాల్లో కాంటాలు వేయకపోవడంతో వాతావరణానికి భయపడి మంచి ధర వస్తుందంటే సూర్యాపేట మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చాను. ఇక్కడ పరిశీలించిన వ్యాపారులు క్వింటాకు 1600 రూపాయలే ఇస్తామంటున్నారు. ఆరుగాలం కష్టపడి అడ్డికి పావుసేరుకు అమ్ముకునేదేందని తేమ పోయే వరకు ఈ రోజు ఆరబెట్టాను. రేపైనా మంచి ధర పడుతుందో లేదో చూడాలి. అధికారులు రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.
–సంతోష్, రైతు, గట్టికల్లు, ఆత్మకూర్.ఎస్ మండలం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట రూరల్, నవంబర్ 5 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు ఆదేశించారు. మండల పరిధిలోని బాలెంల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఐకేపీ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలన్నారు. రహదారులపై ఎట్టిపరిస్థితుల్లో ధాన్యాన్ని ఆరబెట్టవద్దని సూచించారు. ఆయన వెంట డీఆర్‌డీఏ పీడీ అప్పారావు, ఏపీడీ సురేశ్, డీఎస్ఓ, తాసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, డీటీ నాగలక్ష్మి, ఏపీఎం వెంకయ్య, సీసీలు, సిబ్బంది ఉన్నారు.

బాలెంల ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మోతె : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని తాసీల్దార్ సంఘమిత్ర అన్నారు. మండల పరిధిలోని రాంపురం తండా ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. కాంటాలు త్వరగా వేయాలని సూచించారు. ఆర్ఐ మన్సూర్ అలీ, ఏఓ అరుణ, ఏపీఎం వెంకయ్య, సీఈఓ అనంతరెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి కనకదుర్గమ్మ ఆలయంలో

ఘనంగా నాగుల చవితి వేడుకలు

నాగుల చవితి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో పూజలు చేసి పుట్టల వద్ద పాలు పోశారు. నాగేంద్రుడిని కొలుస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.

కోదాడ రూరల్ : తమ్మర పుట్ట వద్ద..

సూర్యాపేటలో పూజలు చేస్తున్న భక్తులు

మహాకవి దాశరథి ఆశయ సాధనకు కృషి చేయాలి

తుంగతుర్తి, నవంబర్ 5 : మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం దాశరథి కృష్ణమాచార్యులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాంకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి తన రచనలతో ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, దుర్గయ్య గౌడ్, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీను, ఉప్పుల నాగమల్లు, బొంకూరి మల్లేశ్, సాయికిరణ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దాశరథి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

క్రీడలు చదువులో ఒక భాగం : ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ రూరల్, నవంబర్5 : క్రీడలు చదువులో ఒక భాగమని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి సలీంషరీఫ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి అజీం బాబా అన్నారు. కోదాడ పట్టణ పరిధి తేజవిద్యాలయలో మంగళవారం నిర్వహించిన నియోజవర్గ స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ అండర్ – 14, 17 బాల, బాలికల ఖోఖో పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కరస్పాడెంట్ ఉస్తేల రమాసోమిరెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, నాగమణి, క్రీడల కన్వీనర్ కొండల్, ఎం.సీతారాంరెడ్డి, పి.ప్రకాశ్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

7 నుంచి చెకుముకి సైన్స్ సంబురాలు

నేరేడుచర్ల, నవంబర్ 5 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సుంకరి క్రాంతికుమార్, శ్రీరాములు తెలిపారు. నేరేడుచర్ల మండల వనరుల కేంద్రం వద్ద చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్‌ను మంగళవారం ఎంఈఓ సత్యనారాయణ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి పాఠశాలలోని 8,9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు చెకుముకి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 7న పాఠశాల స్థాయి, 21న మండ స్థాయి, 28న జిల్లా స్థాయి, డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో అదిలాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్ పాల్గొన్నారు.

నేరేడుచర్లలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీచర్లు

కోదాడ రూరల్ : చెకుముకి సంబురాల పోస్టర్‌ను ఎస్‌వీ హైస్కూల్‌లో కోదాడ డివిజన్ చెకుముకి కోఆర్డినేటర్ డీఎన్ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, మండల కన్వీనర్ ఎం. జానకిరామ్ ఆవిష్కరించారు.

నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : సీఐటీయూ

సూర్యాపేట టౌన్, నవంబర్ 5 : నిర్మాణ రంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్‌లను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. ఆ సంఘం అధ్యక్షులు అనంతుల మల్లయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా లేబర్ కమిషనర్ జగదీశ్‌కు మంగళవారం కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కరిమల శేఖర్, మల్లెపాక నగేశ్, ఒగ్గు సైదులు, మేడే ప్రభాకర్, అలీ, సోమయ్య, అబ్బాస్, లింగయ్య, మల్లయ్య, ఉపేందర్, గోపి, కృష్ణ పాల్గొన్నారు.

'జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి'

సూర్యాపేట టౌన్, నవంబర్ 5 : దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం రాత్రి హైదరాబాద్ హైదర్‌నగర్ డివిజన్ ప్రగతినగర్ అంబీర్ చెరువు వద్ద మహాత్మాగాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. నాయకులు కొండ శ్రీనివాస్‌రావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతుమూరి భిక్షం, కోటగిరి శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

నాగారం, నవంబర్ 5 : సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలుపవద్దని ఎస్ఐ ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలియని యాప్స్‌ని డౌన్‌లోడ్ చేసుకొని సైబర్ మోసగాళ్ల చేతుల్లో మోసపోవద్దన్నారు. సైబర్ మోసాలపై టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మాలలు సిద్ధం కావాలి'

హుజూర్‌నగర్ , నవంబర్ 5 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మాలలు సిద్ధం కావాలని మాల మహానాడు నాయకులు దగ్గుపాటి బాబురావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాల్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బుధవారం కౌండిన్య ఫంక్షన్ హాల్ నిర్వహించే సమావేశానికి ఏడు మండలాల నుంచి మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవాలు

నడిగూడెం, నవంబర్ 5 : నడిగూడెంలోని షిరిడీ సాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బాబాకు పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. కోదాడకు చెందిన జానకి రామయ్య గురూజీ భక్తులకు సాయి సత్సంగం ఆధ్యాత్మిక సందేశం ఇచ్చారు.

లబ్ధిదారుల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు ప్రాధాన్యమివ్వాలి

పెన్‌పహాడ్, నవంబర్ 5 : రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వ్యవసాయ కార్మికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం తాసీల్దార్ లాలునాయక్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, నర్సయ్య, జయంత్, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 5 : హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌గా కె. శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటి వరకు కమిషనర్ విధులు నిర్వహించిన యాకుబ్ పాష నేరేడుచర్ల మున్సిపాలిటీ మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు.

అవమానంతో యువకుడి ఆత్మహత్య

కోదాడ రూరల్, నవంబర్5 :మండల పరిధి కూచిపూడి గ్రామానికి చెందిన తేజావత్ సాయిభగవాన్(24) కోదాడ పూల దుకాణంలో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి బాలాజీనగర్‌కు చెందిన పవన్ తన సోదరిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని తన మిత్రులైన నందులాల్, సిద్దు, నవీన్, సాయితో కలిసి రాత్రి సుమారు 11 గంటల సమయంలో హుజూర్‌నగర్ ఫ్లైవర్ సమీపంలో మాట్లాడుదామని పిలిచి దాడి చేశారు. రాత్రి ఇంటికి వచ్చిన సాయి అవమాన భారంతో ఇంట్లోని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా విషయం గమనించిన కుటుంబ సభ్యులు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్సకు ఖమ్మం తరలించగా మంగళవారం మృతి చెందాడు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి కేసులో మరో ముగ్గురి అరెస్ట్

మేళ్లచెర్వు, నవంబర్ 5 : 252 గ్రాముల గంజాయిని ట్యాంకర్‌లో అక్రమంగా రవాణా చేసిన కేసులో డ్రైవర్ నాగరాజును గత శనివారం అరెస్ట్ చేసిన పోలీసులు మంగళవారం మరో ముగ్గురిని పట్టుకున్నారు. నాగరాజును విచారించగా ఒడిశాలోని గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి మండల కేంద్రానికి చెందిన తన ముగ్గురు మిత్రులు యాంపంగు మహేశ్, మంగలిపల్లి సిసింద్రీ, బుస్కా నరేశ్ తాగడానికి తెస్తున్నట్లు అంగీకరించారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పరమేశ్ తెలిపారు.

నేడు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

గరిడేపల్లి, నవంబర్ 5 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో బుధవారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, చేయబోతున్న రైతులు, యువతకు ఒక్కరోజు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.నరేశ్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ ఉత్పత్తులను స్టాల్‌లో ప్రదర్శించవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు, యువత ఆధార్‌కార్డుతో పూర్తి వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.

పెంచికల్ దిన్నె పశువైద్యాధికారిగా నరేశ్

నేరేడుచర్ల, నవంబర్ 5 : మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామ పశువైద్యాధికారిగా జంపాల నరేశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రవినాయక్ గరిడేపల్లి మండల పశువైద్యాధికారిగా బదిలీకాగా నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన జంపాల నరేశ్ ఇక్కడ తొలిసారిగా బాధ్యతలు స్వీకరించారు.

18న భద్రావతి భవనారుషి దేవాలయ ప్రతిష్ఠ

మేళ్లచెర్వు, నవంబర్ 5 : మండల కేంద్రంలోని శివాలయం వెనుక నూతనంగా నిర్మించిన భద్రావతి భవనారుషి దేవాలయ ప్రతిష్ఠ ఈ నెల 18న జరుగనుంది. ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వాన పత్రిక కరపత్రాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవి